కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కు పెద్దపీట.. ఇది చంద్రబాబు ఘనతే

జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి పువ్వల శ్రీనివాసరావు

విశాలాంధ్ర - బొబ్బిలి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఏడాది బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ పునర్ నిర్మాణానికి రూ. 15, వేల కోట్లు, ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టుకి అధిక నిధులు కేటాయింపు, వైజాగ్ చెన్నై పారిశ్రామిక కారిడార్ నిర్మాణానికి అధిక నిధులు కేటాయింపు, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ, ప్రకాశం జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రగతికి అనుభవజ్ఞుడైన పాలకుడు అవసరాన్ని గుర్తించి ప్రజలు అద్భుతమైన రీతిలో పట్టం కట్టిన వైనం.. అందుకు ప్రతిఫలం నేడు ఏపీ రాష్ట్రానికి కేంద్రం బడ్జెట్లో లభిస్తున్న ప్రాధాన్యతే తార్కాణంని అన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ల తనిఖీలు

అనుమతి లేని ప్లాంట్ల సీజ్

విశాలాంధ్ర - విజయనగరం : జిల్లా ప్రజలకు సురక్షిత త్రాగునీటిని అందించడానికి కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా అనధికారిక ఆర్ఓ వాటర్ ప్లాంట్లపై దృష్టి సారించారు. జిల్లాలో అన్ని వాటర్ ప్లాంట్లను తనిఖీ చేయాలని ఆదేశించారు. దీంతో ఈ ప్రక్రియ జిల్లా వ్యాప్తంగా సోమవారం నుంచి మొదలయ్యింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వాటర్ ప్లాంట్లను తాశిల్దార్లు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తనిఖీలు చేశారు. మున్సిపల్ ప్రాంతాల్లో కమిషనర్ల ఆధ్వర్యంలో ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. మంగళవారం నాటికి అన్ని ప్లాంట్లను తనిఖీ చేసి, నివేదిక అందజేయాలని కలెక్టర్ ఆదేశించడంతో, ప్రస్తుతం మున్సిపల్ యంత్రాంగాలు ఈ ప్రక్రియలో నిమగ్నమై ఉన్నాయి. జిల్లాలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్, ఫుడ్ సేఫ్టీ వారి నుంచి అనుమతి పొందిన ప్యాకేజ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంటు కేవలం 17 ఉన్నాయి. ఈ ప్లాంటు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం నిర్వహిస్తున్నారు. ఇవి కాకుండా మరో 63 ప్లాంటు ఎటువంటి అనుమతులు లేకుండానే నీటిని ప్యాక్ చేసి, ప్యాకెట్లు, లీటరు బాటిల్లలో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఇటువంటి ఆర్వో ప్లాంట్లపై ఇప్పుడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు చర్యలకు ఉపక్రమించారు. అనుమతి లేని ప్లాంట్ల సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉండే అవకాశం ఉంది. అదేవిధంగా ట్రస్ట్ ల పేరుతో చాలా చోట్ల వాటర్ ప్లాంటు నిర్వహిస్తున్నారు. వీరు 20 లీటర్ల క్యాన్లతో త్రాగు నీటిని విక్రయిస్తున్నారు. ఇంటింటికి కూడా ఈ క్యాన్లలో నీటిని సరఫరా చేస్తున్నారు. ఇలా లక్షల రూపాయల నీటి వ్యాపారం జరుగుతుంది. వాస్తవానికి ట్రస్టుల ద్వారా ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేసి నీటిని విక్రయించేవారు, క్యాన్లలో నీటిని సరఫరా చేయకూడదు. ప్లాంటు వద్ద నామమాత్రపు రుసుం తీసుకొని, వినియోగదారులు తెచ్చుకున్న పాత్రలో నీటిని నింపి ఇవ్వాల్సి ఉంటుంది. ఇలాంటి సేవా దృక్పథంతో నిర్వహిస్తున్న ఆర్వో ప్లాంట్లు తక్కువగానే ఉన్నాయి. జిల్లా కలెక్టర్ అంబేద్కర్ ఆదేశాల మేరకు ఆర్ఓ ప్లాంట్లను తనిఖీ చేయగా, అనధికారికంగా నిర్వహిస్తున్న పలు వాటర్ ప్లాంట్లు బయటపడ్డాయి. కేవలం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులే మొత్తం 31 వాటర్ ప్లాంట్లను తనిఖీ చేయగా, వీటిలో 4 ప్లాంట్లకు మాత్రమే అనుమతి ఉన్నట్లు తేలింది. అనుమతులు లేని వాటిని రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. ఇలా ప్రతీ మండలంలో తాశిల్దార్ల ఆధ్వర్యంలో చేసిన తనిఖీల్లో, ఎక్కువ ప్లాంట్లు అనధికారికంగా ప్యాకేజ్ వాటర్ ను విక్రయిస్తున్నట్లు తేలింది. వీటన్నిటిపైనా అధికారులు చర్యలు తీసుకోనున్నారు. దీనిలో భాగంగా ఆయా ప్లాంట్లు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తక్షణమే అన్ని రకాల అనుమతులను తీసుకోవాలని, ఆ తరువాతే ప్లాంట్లను నిర్వహించాలని, అంతవరకు నీటి విక్రయాలను ఆపివేయాలని యజమానులకు నోటీసులు ఇచ్చారు. కొన్ని ప్లాంట్లు ఇతర శాఖల అనుమతులు తీసుకున్నప్పటికీ, జిల్లాలో కాలుష్య నియంత్రణ మండలి నుంచి అనుమతి తీసుకోలేదు. ఉదాహరణకు కొత్తవలస మండలంలో మొత్తం 12 ఆర్ఓ ప్లాంట్లను తనిఖీ చేయగా, వాటిలో 9 ప్లాంట్లకు అనుమతులు లేవని తేలింది. బొండపల్లి మండలంలో పది వాటర్ ప్లాంట్లను తనిఖీ చేసి, అన్నిటికీ కాలుష్య నియంత్రణ మండలి నుంచి అనుమతులు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు.

సురక్షిత నీటిని మాత్రమే అందించాలి
కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

ఆర్వో ప్లాంట్ల ద్వారా ప్రజలకు సురక్షిత త్రాగునీరు మాత్రమే అందించాలి. ప్లాంటుకు ప్రభుత్వ నిభందనలు ప్రకారం అనుమతులు తప్పనిసరి. అనుమతులు లేని ఆర్వో ప్లాంట్లను మునివేస్తాం.

ఎస్పీ వకుల్ జిందాల్‌ని కలిసిన హోంగార్డు అసోసియేషన్ సభ్యులు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్పీ వకుల్ జిందాల్ ని మంగళవారం జిల్లా హెూంగార్డుల అసోసియేషన్, కో-అపరేటివ్ సొసైటీ తరపున మర్యాద పూర్వకంగా కలిసి అబినందలు తెలియిజేశామని హెూం గార్డుల జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు పడగల బంగార్రాజు తెలిపారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ ఇటీవల నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన వకీల్ జిందాల్ కి తమ సమస్యల్ని విన్నవించామన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ, హెూం గార్డుల సమస్యలు, కో- ఆపరేటివ్, సొసైటీ, సమస్యలు మీద, అతిత్వరలో చర్చించి చర్యలు తీసుకుంటామని, తగిన సూచనలు, సలహాలు ఇచ్చి, హెూగార్డుల అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెూం గార్డుల జిల్లా కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ పి.సుశీల, సభ్యులు, డైరెక్టర్ లు మహేష్, పతివాడ శంకర్రావు, రమణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

స్టూడెంట్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - గుర్ల : మండలంలోని పాలవలస మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఎంపీపీ పొట్నూరు ప్రమీల మంగళవారం స్టూడెంట్ కిట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సదు పాయాలను విద్యార్థుల సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లూరు రాము, బూర్లె శ్రీనివాసరావు, అప్పలనాయుడు, తెదేపా నాయకులు అప్పలనాయుడు, పైడినాయుడు, భాష, నారాయణరావు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అనుమతులు లేని శుద్ధ జల ప్లాంట్లు సీజ్ చేసిన రెవెన్యూ సిబ్బంది

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహించిన శుద్ధ జల ప్లాంట్లు సోమవారం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అప్పలరాజు వీఆర్వోలు శకుంతల, రామయ్య, గోపాలం పలుచోట్ల అనుమతులు లేని ప్లాంట్లను సీజ్ చేశారు. నివేదికను తాసిల్దార్ బి.రాజ్యలక్ష్మికు సమర్పించారు.

ఉద్దవోలులో కురిసిన వర్షాలకు కూలిన మిద్దె ఇల్లు

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో ఉద్దవోలులో సోమ వారం రాత్రి కురిసిన వర్షానికి గ్రామానికి చెందిన కోటిపల్లి. చిల కమ్మా మిద్దె ఇల్లు తెల్లవారుజామున కూలి పోయింది. అయితే ఆమె అప్పుడే బయటికి వెళ్లడంతో త్రుటిలో ప్రాణాపాయం నుండి బయటపడింది. నిరుపేద అయినా వృద్ధురాలుకి ప్రభుత్వము అన్ని విదాల ఆదుకోవాలని గ్రామస్తులు తెలిపారు. సంఘటన స్థలాన్ని మంగళవారం వీఆర్వో ఎం రవికుమార్ పరిశీలించి నివేదికను తాసిల్దార్ కార్యాలయానికి అందజేశారు.

ప్రత్యేక హోదా అవసరం : సీపీఐ జిల్లా కార్యదర్శి రమణ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఆంధ్ర రాష్ట్రానికి కచ్చితంగా ప్రత్యేక హోదా అవసరం ఎంతైనా ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి రమణ అన్నారు. మంగళవారం కేంద్ర మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హెూదా ఆంధ్ర రాష్ట్రానికి ఎంతైనా ఉందని ఆ విషయాన్ని కనీసం ప్రస్తావించకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతికి నిధులు కేటాయించడం శుభపరిణామే కానీ రాష్ట్రాన్ని అన్ని విధాల ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్రానిదే అన్నారు. పోలవరం నిర్వాసితులకు నిధులు కేటాయించక పోవడం ఏమిటని ప్రశ్నించారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, రోడ్లు, తదితర సమస్యలపై కూడా పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలకు గతంలో కంటే మెరుగైన ప్యాకేజీలు ఇవ్వాల న్నారు. విశాఖ రైల్వే జోన్ ఎక్కడ ప్రస్తావన చేయలేదని, అలాగే నిరుద్యోగుల నిర్మూలన కోసం ఎటువంటి చర్యలు చేపడుతున్నారో చెప్పాలన్నారు. ఏది ఏమైనప్పటికీ ఆంధ్ర రాష్ట్రానికి కచ్చితంగా ప్రత్యేక హెూదా ఉండాలన్నారు.

కాలానుగుణ వ్యాధులకు దోమల ప్రధాన కారణం

కమిషనర్ ఎంఎం నాయుడు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : కాలానుగుణ వ్యాధులకు దోమలే ప్రధాన కారణమని, వాటి నియంత్రణ బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎంఎం నాయుడు పేర్కొన్నారు. మంగళవారం కాటవీధి తదితర ప్రాంతాలలో పర్యటించి ప్రజలలో విస్తృత అవగాహన కల్పించారు. ఎట్టి పరిస్థితుల్లో దోమలు వృద్ధి కాకుండా చూడాలని ప్రజలను కోరారు. నిరంతరం దోమల నియంత్రణకు తాము అన్ని విధాలా చర్యలు చేపడుతున్నప్పటికీ ప్రజలు కూడా సహకరించి దోమల వృద్ధి కేంద్రాలు లేకుండా చూడాలన్నారు. ప్రధానంగా నీటి నిల్వలు లేకుండా ప్రతిరోజు శుభ్రపరచుకోవాలన్నారు. ఆయా ప్రాంతాలలో ఉన్న టిఫిన్ దుకాణాల వద్దకు వెళ్లి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. అలాగే కాటవీధి పాఠశాలకు చేరుకుని విద్యార్థుల్లో చైతన్యం తీసుకొచ్చారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే దోమలు వల్ల సంక్రమించే రోగాల గురించి తెలుసుకోవాలన్నారు. నేటి నుండి విద్యార్థులు తమ ఇళ్లల్లో నీటి నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటిని పరిశుభ్రపరచుకోవాలని సూచించారు. నిరుపయోగంగా పడి ఉన్న టైర్లలో, కొబ్బరి చిప్పలలో, గుంతలలో, ఎయిర్ కూలర్లలో ఎక్కువగా నీరు నిల్వ ఉండిపోతుందని అవే దోమలకు వృద్ధి కేంద్రాలుగా నిలుస్తున్నాయని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు అనేక చోట్ల నీరు నిల్వ ఉంటుందని వాటిని పరిశుభ్రపరుచుకోవాలని చెప్పారు. వారంలో ఒకరోజు డ్రైడే పాటించాలని అయితే ప్రస్తుతం ఇబ్బందికర పరిస్థితులు ఉన్న నేపథ్యంలో ప్రతిరోజు వ్యర్థనీటిని ప్రక్షాళన చేయాలని చెప్పారు. దోమలు వృద్ధి కాకుండా తాము కుంటలలో, చెరువులలో ఇప్పటికే ఆయిల్ బాల్స్ వేసామని, అలాగే యాంటీ లార్వా ఆపరేషన్‌ను ముమ్మరం చేసామని చెప్పారు. అనేక ప్రాంతాలలో ఫాగింగ్ యంత్రాలతో దోమల నియంత్రణకు చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ దోమ తెరలు తప్పనిసరిగా వాడుకోవాలని అన్నారు. చిన్నపిల్లల పట్ల మరింత జాగ్రత్తగా ఉండి దోమలు దరిచేరకుండా చూడాలన్నారు. అనారోగ్యం గురైన వెంటనే సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి తక్షణమే వైద్య సహాయం తీసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో పారిశుధ్య పర్యవేక్షకులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సెంచూరియన్‌లో కోర్సులు భేష్!

విశాలాంధ్ర - నెల్లిమర్ల : సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో ఉపాధికి దోహదపడే కోర్సులు నిర్వహించడంతోపాటు అద్భుతమైన ప్రయోగశాలలు ఉన్నాయని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. మంగళవారం విశాఖపట్నంనకు చెందిన ప్రముఖులు విశ్వ విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ముందుగా ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ ఎన్ రాజు వారికి విశ్వవిద్యాలయంలో ఉన్న సౌకర్యాల గురించి వివరించారు. అనంతరం ఐక్యూఎసీ డీన్ పీఎస్వీ రమణారావు, డీన్ ప్రొఫెసర్ మురళీ, డీన్ సన్నీడయోల్, డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎస్ ఆచార్యులు వారికి విశ్వ విద్యాలయంలో ప్రయోగశాలలు, జైరోప్లేన్, ఆప్టోమెట్రీ, రేడియాలజీ, ఎఆర్ విఆర్ ల్యాబ్. ఫొరె న్సిక్ ల్యాబ్ తదితర విభాగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిల్వర్ ఒక్ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ ఎం.ఈశ్వర్, జి.గిరీష్, గౌరీ పీజీ కళాశాల కరెస్పాండెంట్ పిఎస్ నాయుడు, డాక్టర్ ఎం.చంద్రశేఖరరావు, కొణతాల రాజు, సూరిశెట్టి జగ్గా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ సేవలు వినియోగించుకోండి

ఎంపీడీఓ చంద్రకళ

విశాలాంధ్ర - భోగాపురం : సచివాలయాలలో నిర్వహిస్తున్న ఆధార్ క్యాంపులు వినియోగించుకోవాలని ఎంపిడిఓ చంద్రకళ కోరారు. మండలంలో జులై 23 నుండి జూలై 27 వరకు ఐదు రోజులు ఆధార్ క్యాంప్ల నిర్వహిస్తామని తెలిపారు. మండలంలో సచివాలయల పరిధిలోగల పెండింగ్ ఉన్నటువంటి ఆధార్ సర్వీసులు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా కొత్త ఆధార్ ఎన్రోల్మెంట్, ఆధార్ డాక్యుమెంట్ అప్డేట్, ఆధార్ తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్ చేస్తామని తెలిపారు. మండల వాసులు అందరు తమ సచివాలయాలలో ఆధార్ సేవలు వినియోగించుకోవాలని కోరారు.

రామాంజనేయ కాలనీ విద్యార్థులకు స్కూల్ బ్యాగు, షూస్, బెల్టులు పంపిణీ

విశాలాంధ్ర - చీపురుపల్లి : మంగళవారం చీపురుపల్లి పట్టణంలో ఆర్డీవో కార్యాలయం పక్కనే వున్న రామాంజనేయు కాలనీ హైస్కూల్లో విద్యార్థులకు బ్యాగ్‌లు, షూస్, బెల్ట్ లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. చీపురుపల్లి పట్టణం రామాంజనేయు కాలనీ ఉన్నత పాఠ శాలలో విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన స్కూల్ బ్యాగ్‌లు, షూస్, బెల్ట్‌లు ఎంపీపీ ప్రతినిధి, మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం, జడ్పీటీసీ ప్రతినిధి, జిల్లా వైస్సార్ పార్టీ సెక్రటరీ వలిరెడ్డి శ్రీనివాసనాయుడు,పట్టణ పార్టీ అధ్యక్షులు పతివాడరాజారావు చేతులు మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యా వ్యవస్థ లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చారు అని తెలిపారు, ఇంగ్లీష్ మీడియం కానీ మధ్యాహ్నం భోజనం కానీ, నాడు నేడు ద్వారా పాఠశాలలు అభివృద్ధి కానీ 8 వతరగతి విద్యార్థులుకు ట్యాబులు కానీ ఇలా చాలా చేసారు అని ఆంధ్రప్రదేశ్ లో చీపురుపల్లి బాయ్స్ హై స్కూల్ లో ఫస్ట్ %ూ×% (ఆర్టిఫిషల్ ఇంటిలిజెంట్)టెక్నాలజీ ల్యాబ్ పెట్టారు అని విద్యార్థులు అందరూ కూడా దీన్ని ఉపయోగించుకోవాలని కోరారు,స్కూల్ లో ఏ సమస్యలు వున్న తప్పకుండా ఆ సమస్య పరిష్కారం కోసం మేము ఎప్పుడు కృషి చేస్తామని తెలిపారు మాజీ ముఖ్య మంత్రి వై యెస్ జగన్మోహన్ రెడ్డి గారు విద్యా వ్యవస్థ లో తెచ్చిన ఈ విప్లవత్మక మార్పులు ఈ ప్రభుత్వం కూడా కొనసాగించాలని కోరారు, కార్యక్రమం లో ఎంపీపీ ప్రతినిధి, మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం, జడ్పీటీసీ ప్రతినిధి, జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు,పట్టణ పార్టీ అధ్యక్షులు పతివాడరాజారావు ఎంపీటీసీ గిరిడి రామదాసు, ఎంపీటీసీ ప్రతినిది కోరుకొండ దాలయ్య,కో అప్షన్ సభ్యుడు ముజకీర్,వార్డ్ మెంబర్స్ మీసాల పోలీస్, ఇప్పిలి కృష్ణ, కర్ణపు ఆది,రౌతు పైడిరాజు,గవిడి సురేష్, కర్రోతు ప్రసాద్, వేంపడాపు నీలకంఠం,మీసాల సీతారాం, యల్లింటి శివ, ప్రభాత్ కుమార్,వినోద్, వెంకీ, సోమేశ్, దన్నాన సత్యం, నాగచైతన్య ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంది గోపి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

నారుమడి యాజమాన్య పద్ధతులు తప్పనిసరి

వర్షాలకు దెబ్బతిన్న నువ్వు పంటను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి నిర్మల

విశాలాంధ్ర - డెంకాడ : ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి, రైతులు వరి నారు మడి యాజమాన్య పద్ధతులు తప్ప నిసరిగా పాటించాలని, డెంకాడ మండల వ్యవసాయ అధికారిని పి.నిర్మల తెలిపారు, మండలంలోని చొల్లంగి పేట, డీఎల్ పాలెం గ్రామంలో మంగళవారం ఈమె పర్య టించారు. గత వారం రోజులుగా పడు తున్న వర్షాలకు నువ్వు పంట నష్టపోయిన రైతులతో మాట్లాడుతూ, నష్టపోయిన రైతుల నివేదికను పై అధికారులకు పంపిస్తామని, రైతులకు భరోసా ఇచ్చారు. రైతులు ఖరీఫ్ సీజన్ సంబంధించిన వరి నారుమళ్ళ పై తగు యాజమాన్య పద్ధతులను పాటించాలని, ఎకరా నారుమడికి కకారబోఫ్యూరన్ 3జీ గులుకులను 2 యూరియాలో కలిపి వేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం అధికారిని టి. సంగీత, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఈ. లలిత, సర్పంచ్ కోరాడ కనకరాజు, రైతులు పాల్గొన్నారు.

వికసిత భారత్ - వికసిత ఆంధ్ర ప్రదేశ్ బడ్జెట్ : మిత్తిరెడ్డి మధుసూదన్ రావు

విశాలాంధ్ర - రాజాం : భారతీయ జనతా పార్టీ విజయనగరం పార్లమెంటరీ కార్యవర్గ సభ్యులు మిత్తిరెడ్డి మధు సూదనరావు రాజాంలో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ 2024 - 2025 ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్ ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు, దేశంలో ఉన్న పేదలు, యువత, రైతులు, మరియు నారీమణులు ఈ నాలుగు రంగాలు చెందిన వారిని మూల స్తంభాలుగా చేసుకుని వార్షిక బడ్జెట్‌ని రూపొందించడం జరిగిందన్నారు, ఈ బడ్జెట్లో చిన్న తరహా, మధ్య తరహా, భారీ తరహా పరిశ్రమలు ఏర్పాటుకు ఆర్థిక సాయం, తద్వారా ఉద్యోగ కల్పన అందించడం జరుగుతుందన్నారు, ఉన్నత చదువులు చదువుతున్న యువతకు రుణాలు, ఈ బడ్జెట్ లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా కొత్తగా మూడు కోట్లు ఉచిత గృహాల నిర్మాణం, దేశంలో ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రాలైన బీహార్, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్ మరియు మన రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలైన ఉత్తరాంధ్ర, రాయలసీమలకు, ఆంధ్రుల జీవనాడి పోలవరం నిర్మాణం, ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్ అమరావతి, ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక సహకారం ఈ బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించడం జరిగింది, దేశంలో పేద ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా రూపొందించిన బడ్జెట్ అన్నారు, ఈ దేశం యొక్క "దశ, దిశ" మారుతుందన్నారు, తద్వారా మోదీ సంకల్పం వికసితభారత్ఏ2047 సహకారమవుతుందన్నారు.

సిటీయూ టూరిజం గ్రాడ్యుయేట్లలకు ప్లేస్‌మెంట్స్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్‌లోని టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ విభాగం, 2019-2024కి చెందిన ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఏంబిఏ తొలి బ్యాచ్ గ్రాడ్యుయేట్లు ,టూరిజం మరియు హాస్పి టాలిటీ పరిశ్రమలో ప్రముఖ కంపెనీల నుండి అద్భుతమైన ఉద్యోగ ఆఫర్‌లను పొందారు. ఈ సంధర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.వి కట్టిమణి ఉద్యోగ అవకాశాలను చేజిక్కించుకున్న విద్యార్థులకు ఆఫర్ లెటర్‌లను అందజేసి విద్యార్దులను, అధ్యాపకులను అభినందించారు. హైదరాబాద్ లోగల ప్రజ్వి వాయేజెస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఎంపికైన చిల్ల ఉదయ్ కుమార్, కె. వెంకట శ్రావణి హైదరాబాద్‌లోని జీవిఆర్ హాలిడేస్ కు ఏంపీక కాబడిన బద్రీ నారాయణ్ అమరియు థామస్ కుక్ లిమిటెడ్‌లో ?3,50,000 ఆకట్టుకునే వార్షిక ప్యాకేజీతో రెడ్డి భాషిని ఎంపిక కాబడ్డారని వీసీ కట్టిమని తెలిపారు ఆనంతరం టూరిజమ్ డిపార్ట్మెంట్ డీన్ ప్రొఫెసర్ జితేంద్ర మోహన్ మిశ్రా మాట్లాడుతూ ఈ బ్యాచ్ లో రిలీవ్ అయిన 100 శాతం మదికి డిపార్ట్మెంట్ ప్లేస్‌మెంట్ అందించగలిగిందని మొత్తం విద్యార్దులు ఐదు కంపెనీలు రిక్రూట్ చేసుకున్నాయని ఇంటిగ్రెటెడ్ ఎంబిఎ ఇన్ టూరిజం ప్రోగ్రామ్ అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యను కలుపుతూ పర్యాటకం మరియు ఆతిథ్య రంగ పరిశ్రమపై విద్యార్థులకు సమగ్ర అవగాహనను అందిస్తుందని తెలిపారు. టూరిజం మరియు హాస్పిటాలిటీ రంగంలో రాణించడానికి నైపుణ్యాలు, విషయ జ్ఞానం వాక్చాతుర్యం ఉంటే మంచి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్, ప్రొఫెసర్ టి.శ్రీనివాసన్, డీన్ ప్రొఫెసర్ జితేంద్ర మోహన్ మిశ్రా మరియు ఇతర అధ్యాపకులు పాల్గొని విద్యార్దులను అభినందించారు.

లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్‌లపై కఠిన చర్యలు

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కరరావు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్‌లపై కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్.భాస్కర రావు అన్నారు మంగళవారం జిల్లా స్థాయి అడ్వజరి కమిటీ సమా వేశము జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.ఎస్. భాస్కర రావు అధ్యక్షతన గర్భధారణ పూర్వ మరియు గర్భస్థ పిండ ప్రక్రియ చట్టం 1994 అమలుపై నియమించిన జిల్లా స్థాయి మరియు ఉప జిల్లా స్థాయి అడ్వయజరి కమిటీ సమా వేశము నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ భాస్కరరావు మాట్లాడుతూ గర్భస్థ పిండ పరిస్థితి, వ్యాధుల గుర్తింపు తదితర పరీక్షలకు వినియోగించవలసిన యంత్రాలను లింగ నిర్ధారణకు ఉపయోగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, ప్రభుత్వం నిర్దేశించిన చట్టాన్ని తప్పక అమలు చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ప్రోగ్రామ్ అధికారులకు స్కానింగ్ సెంటర్‌లను విధిగా పర్యవేక్షించాలని, అసిస్టెడ్ రీ ప్రొడక్టివ్ టెక్నాలజీ రేగులేషన్ (ఏఆర్‌టి) చట్టం -2021, సరోగసీ రేగులేషన్ చట్టం - 2021 ప్రకారం జిల్లాలోని ఫెర్టిలిటీ కేంద్రాలు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో వ్యాది నిరోధక టీకా అధికారి, పి.సి.పి.ఎన్.డి.టి నోడల్ అడికారి డా.అచ్చుత కుమారి, ఉప జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డా.ఎస్. సూర్య నారాయణ, డా.కె.గౌరీ శంకర్ జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి, డా. అరుణ శుభశ్రీ రావు, స్త్రీ వైద్య నిపుణులు ఘోషా ఆసుపత్రి, డా. ఆర్.సుజాతదేవి చిన్న పిల్లల వైద్య నిపుణులు, ఘోషా ఆసుపత్రి. శ్రీ కృష్ణ గారు నేచర్ ఎన్జీవో చిన్న తల్లి డెమో ఇతర ప్రోగ్రామ్ అధికారులు మరియు డెమో సెక్షన్ సభ్యులు పాల్గొన్నారు.

వైసీపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు : కిమిడి

విశాలాంధ్ర - చీపురుపల్లి : గత ఐదు సంవత్సరంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన అరాచకాలతో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు ప్రజలు చరమ గీతం పాడారని ఆయన అన్నారు. వైసిపి అధికారంలో ఉన్న ఐదేళ్లు అరాచకాలు సృష్టించడంతో ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించినా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఇంకా బుద్ధి రాలేదని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. ఆయన చీపురుపల్లిలో మంగళ వారం విలేకరులతో మాట్లా డుతూ గాడి తప్పిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సరిదిద్దుతూ, సామరస్య పాలన అందిస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి అరాచకాలు చేయించ దానికి కుట్రలు చేస్తు న్నారన్నారు. ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పినా జగన్మోహన్‌రెడ్డికి నేర సంస్కృతి ఇంకా పోలేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టు బడులు రానివ్వ కుండా విధ్వంసాలు సృష్టించాలని జగన్మోహన్ రెడ్డి చూస్తు న్నారన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో గృహ నిర్బంధాలు, అక్రమ కేసులు బనాయించడం, అక్రమ అరెస్టులు తప్ప ఇంకేమి సాధించ లేదన్నారు. పోలీస్ వ్యవస్థను, చట్టాన్ని తన చేతిలోకి తీసుకొని రాష్ట్రాన్ని పూర్తిగా సర్వనాశనం చేసి ఇప్పుడు నాటకాలు ఆడు తురన్నారు. జగ న్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్ళేటప్పుడు గేటు వద్ద పోలీసులపై ప్రవర్తించిన తీరును చూసి జగన్‌ను ప్రజలు అసహ్యించు కుంటు న్నారన్నారు. ఢిల్లీలో ఆందోళనలు నిర్వహించి రాష్ట్రానికి పెట్టు బడులు, నిధులు రాకుండా జగన్ కుట్ర పన్నుతు న్నార న్నారు. రాష్ట్ర అభివృద్ధి, పోలవరం, రాజధాని నిర్మాణం చేయడం జగన్‌కి ఏమాత్రం ఇష్టం లేదన్నారు. అసెంబ్లీకి వెళ్లడానికి ఇష్టం లేకే జగన్ రాద్ధాంతం చేస్తున్నారన్నారు. తన వెనుక ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాపాడు కోవడానికే జగన్ ఇలా నిరసనలు అంటూ హడావుడి చేస్తున్నారన్నారు.

ప్రభుత్వ స్థలం ఆక్రమణపై తూతూ మంత్రంగా జరిపిన విచారణ

ఫిర్యాదు దారులును, ఆక్రమణ దారుడును విచారించని రెవిన్యూ అధికారులు

విశాలాంధ్ర - మెరక ముడిదాం : మండలంలో గల భీమవరం పంచాయతీకి చెందిన వాకచర్ల జయశంకర్ రావు ప్రభుత్వ స్థలం ఆక్రమించు కున్న ట్లుగా గ్రామంలో ఉన్న వ్యక్తులు తహసీల్దార్ కు 26-6 2024లో ఫిర్యాదు చేయ డం జరిగింది. ఆ ఫిర్యాదు మేరకు రెవెన్యూ యంత్రాంగము మంగళవారం నాడు ఆర్‌ఐ నాగమణి ఆధ్వర్యంలో సర్వేర్ శ్రీనివాసరావు కొంతమంది విఆర్ఓ లతో కలిపి ప్రభుత్వ స్థలం ఆక్రమించుకున్న వ్యక్తిని విచారించగా మాకు పట్టా ఉందని, మేము కోర్టులో కేసు వేసుకున్నామని, పంచాయితీ తీర్మానం తీసుకున్నామని, ఆర్‌ఐ నాగమణికి తెలపటం జరిగింది.అందుకు స్పందించిన ఆమె మీకు ఇచ్చినటువంటి పట్టా నెంబర్ 28/1 మా రికార్డుల్లో లేదని ఆక్రమణదారుడుకు తెలియజేయటం జరిగింది.దీంతో ఆక్రమణ దారుడు వద్ద ఎటువంటి ఆధారాలు లేకపోవటంతో ప్రభుత్వం స్థలంగా గుర్తించిన అధికారులు విచారణ ముగించి నివేదికను ఉన్నతాధికారులుకు సమర్పించటం జరుగు తుందని ఆర్ ఐ నాగమణి తెలిపారు. విచారణ కార్యక్రమంలో మండల సర్వేయరు శ్రీనివాసరావు, విఆర్ఓ, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణమునకు 50 వేల 116 రూపాయలు విరాళం

విశాలాంధ్ర - చీపురుపల్లి : చీపురుపల్లిలో నూతనముగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప ఆలయ నిర్మాణం నిమిత్తం అయ్యప్ప స్వామి భక్తుడు నగదును విరాళంగా ప్రకటించారు. శ్రీకాకుళం జిల్లా జి.సిగడాం మండలం బాతువ గ్రామానికి చెందిన గౌరీ శంకర్ ట్రేడర్స్ యజమాని ముళ్ళు అప్పలనాయుడు దంపతులు 50116 విరాళంగా ప్రకటించారు.

శ్రీఅయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు. అయ్యప్ప స్వామి ఆలయ ట్రస్ట్ సభ్యులు అప్పికొండ ఆదిబాబు, ఎస్‌విజి శ్రీనివాసరావు, దిలీప్ కుమార్ ధనుక, గొల్ల స్వామి లకు ఫుల్లు అప్పలనాయుడు దంపతులు 50 వేల 116 రూపాయలు నగదును మంగళవారం అందజేశారు.

ఘనంగా చంద్రశేఖర్ ఆజాద్ జన్మదిన వేడుకలు

ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసిన కళాశాల సిబ్బంది

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ప్రభుత్వ డిగ్రీ కళాశాల హిస్టరీ శాఖ భవనం ఎందు చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ భారతీయ విప్లవకారుడు. హిందుస్థాన్ రిపబ్లిక్ ఇన్ అసోసియేషన్ స్థాపకుడు చంద్రశేఖర్ ఆజాద్ 1906 జులై 23న బాబ్రా గ్రామంలో ఒక బ్రాహ్మణ కుటుంబంలో తివారి తల్లి జాగరుని దేవి ఆలీ రాజు పూరి సంస్థానంలో జన్మించారు.. అతను తల్లి కొడుకుని గొప్ప సంస్కృత పండితుడు కావాలని కోరుకుంది . అయితే అతను 1921లో సహాయ నిరాకరణ ఉద్యమ ఉధృతంగా ఉన్నప్పుడు 15 వయసులో విద్యార్థి దశలో చంద్రశేఖర్ సహాయ నిరాకరణ ఉద్యమం చేరి డిసెంబర్ 24 అరెస్ట్ అయ్యాడు మెజిస్ట్రేట్ అతను తన తండ్రి పేరు అడిగితే స్వతంత్రమని, అతని పేరు ఆజాద్ అని, అతని ఇల్లు జైలు అని తలతిక్క సమాధానం చెప్పాడు ఆ ప్రశ్నలకు జడ్జి 15 కొరడా దెబ్బలు 15 రోజులు జైలు శిక్ష విధించారని , స్వతంత్రం కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా పోరాడిన గొప్ప వీరుడని 24 సంవత్సరాలకే భరతమాత ఒడిలో చేరాడని ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు గారు కొనియాడారు. చరిత్ర శాఖ ఉపన్యాసకులు చల్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ జీవిత చరిత్ర విద్యార్థులు తెలియజేశారు. ఈ కార్యక్రమంల వైస్ ప్రిన్సిపాల్ కే వాసుదేవరావు, ఐక్యసి కోఆర్డినేటర్ డాక్టర్ సుధీర్, తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ శ్రీలక్ష్మి, మరియు కామర్స్ ఉపన్యాసకులు ఈరన్న, భాస్కరరావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వార్డు సచివాలయ సిబ్బంది సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి

మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి

విశాలాంధ్ర - బొబ్బిలి : వార్డు సచివాలయ సిబ్బంది వార్డులో నెలకొన్న సమస్యల పై ప్రత్యేక దృష్టి సారించాలని విధుల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బంది కఠిని చర్ల తప్పవని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి పట్టణంలో క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా రెవెన్యూ ఆఫీసర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఇన్చార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీరు, వార్డ్ అడ్మిన్ సెక్రటరీ, శానిటేషన్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ, ఎమినిటీ సెక్రటరీ మరియు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్స్ సెక్రటరీలతో అగురు వీధి సచివాలయ పరిధిలోగల చిన్న బజారు, విశ్వబ్రాహ్మణ వీధి మరియు అగురు వీది ,ఏరియాలలో పర్యటించారు.సచివాలయం పరిధిలో జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించి వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ వారికి సూచనలు జారీ చేశారు. చిన్న బజారు ఏరియాలో రోడ్లను ఆక్రమించి షాపులను ఏర్పాటు చేస్తున్న వ్యాపారస్తులను ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా వారి షాపులను లోపలకు పెట్టుకోవాలని ఆదేశించారు. చిన బజార్ నుండి పెద్ద బజారు వరకు రోడ్డును మరియు కాలువలను నిర్మించాలని ఆవార్డు కౌన్సిల్ సభ్యులు కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లగా రోడ్లు కాల్వల నిర్మాణం కోసం ప్రతిపాదన తయారు చేయాలని మునిసిపల్ ఇంజనీరింగ్ ఏఈని ఆదేశించారు. వార్డులో జరుగుతున్న మంచినీటి సరఫరా పరిశీలించారు. తదుపరి జయప్రకాష్ స్కూల్ మరియు బైపాస్ రోడ్డులలో ఉన్న హెూల్ లను పరిశీలించి వారిని నిర్మూలించడానికి అంచనాలు తయారు చేయాలని మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్‌కి ఆదేశించారు. వాట్ కౌన్సిల సభ్యులు గెంబలి శ్రీనివాసరావు, వెలగాడ హైమావతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికై కేంద్రం చేసిన ప్రత్యేక కేటాయింపులపై హర్షం

విశాలాంధ్ర - చీపురుపల్లి : కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికై కేంద్రం చేసిన ప్రత్యేక కేటాయింపులపై బిజెపి చీపురుపల్లి అసెంబ్లీ కో కన్వీనర్ మన్నెపూరి శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో రాష్ట్ర అభివృద్ధికై కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రత్యేక కేటాయింపులకు గాను ప్రధాని నరేంద్ర మోదీకీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈసారి కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక కేటాయింపులు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి బిజెపి చీపురుపల్లి నియోజక వర్గం అసెంబ్లీ కో కన్వీనర్ మన్నెపూరి శ్రీనివాసరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ బడ్జెట్‌లో అమరావతికి కేంద్ర ప్రభుత్వం రూ.15,000 కోట్ల బహుపాక్షిక ఏజెన్సీల ద్వారా ఆర్థిక సహాయం, మరియు భవిష్యత్తులో మరిన్ని నిధుల కేటాయింపు హామీ వల్ల ఆంధ్రప్రదేశ్ ఆధునిక రాజధాని నగర కల సాకారం కానుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా మన్నెపూరి శ్రీనివాసరావు ప్రభుత్వానికి ధన్యవాదాలు, వ్యక్త పరిచారు కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక కేటాయింపులతో రాష్ట్ర ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అమరావతి రాజధాని నిర్మాణానికి భారీ ఆర్థిక సాయంతో పాటు పోలవరం పూర్తి చేయడానికి, ఇంకా రెండు పారిశ్రామిక పట్టణాల మౌలిక సదుపాయాల అభివృద్ధికై నిధులు, ఆర్థికాభివృద్ధికి మూలధన వ్యయం అందజేత, రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు చెందిన వెనుకబడిన జిల్లాలకు అభివృద్ధి గ్రాంట్లు వంటి అనేకరకాల సహాయాన్ని ఈ బడ్జెట్‌లో ఇచ్చినందుకు ప్రధాని శ్రీ మోడీ గారికి మన్నెపూరి కృతజ్ఞతలు తెలియజేశారు. విభజనలో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం గత 10 సంవత్సరాల్లో అన్ని రకాలా సాయం అందించిందని, కానీ ఈ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ పట్ల ప్రత్యేక దృష్టికి ఎన్నికల్లో ఎన్డీఏకు అనుకూల ప్రజల తీర్పు కారణమైనది అనీ ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పుకున్న బలానికి ఇది మరో నిదర్శనమని మన్నెపూరి వ్యాఖ్యానించారు.

బ్యాడ్మింటన్ జిల్లా స్థాయి 55 సం,, డబుల్స్ కేటగిరీలో ప్రథమ స్థానం పొందిన రేగలబంద అప్పారావు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : విజయనగరం జిల్లాస్థాయి లో విజయనగరం జిల్లా బ్యాటమెంటన్ అసోటీషియేషన్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో 55 సం.రాల కేటగిరిలో డబుల్స్ లో మొదటి స్థానం పొందిన శృంగవరపు కోటకు చెందిన రేగల బంద అప్పారావు, కొత్తవలస మండలం వియ్యం పేట కు చెందిన పూలబంటి అప్పారావుల డబుల్స్ టీం మొదటి స్థానం గెలుచుకుంది, వీరు త్వరలో గుంటూరులో జరగబోయో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయి, అక్కడ జరగ బోయే రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లి ఆడబోతున్నారు, వీరిని స్థానిక మాజీ జిల్లా బ్యాటమెంటన్ అషోయేషన్ అధ్యక్షులు ఇందుకూరి రఘురాజు, సుబ్బలక్ష్మి దంపతులు, వెంకటరావు, బ్యాటమేంటన్ కోచ్ పొట్నూరు శ్రీరాములు అభినందించారు.

విద్యార్థి దశలోనే దేశభక్తిని పెంపొందించండి

విశాలాంధ్ర - రాజాం : నేడు స్వాతంత్ర్య సమర యోధులు బాల గంగాధర్ తిలక్ మరియు చంద్ర శేఖర్ ఆజాద్ జయంతిని పురస్కరించుకుని రాజాంలో జ్ఞాన జ్యోతి విద్యాలయం కరస్పాండెంట్ తారకేశ్వరరావు ఆధ్వర్యంలో, మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, భారతదేశ ప్రజల హితం కోసం, భావితరాల కోసం, అత్యంత చిన్న వయసులోనే దేశ భక్తిని నింపుకుని ఎందరినో ప్రేరేపించి, బ్రిటీష్ వారి గుండెల్లో భయాన్ని పుట్టించి, మనందరి కోసం పోరాడి ప్రాణ త్యాగం చేసిన మహానుభావుడు చంద్ర శేఖర్ ఆజాద్ ని ఎల్లవేళలా స్మరించుకుని ఆదర్శంగా తీసుకోవాలని, అలాగే స్వరాజ్యం నా జన్మ హక్కు అని నినదించిన బాల గంగాధర్ తిలక్ ఉద్యమ స్పూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని, ప్రతిఒక్కరూ తనకోసం తన కుటుంబం కోసం మాత్రమే కాకుండా దేశ హితం కోసం చేయగలిగినంత మంచిని చేయాలని, మహాత్ముల ప్రాణ త్యాగాలను స్మరించుకుని కృతజ్ఞతతో జీవించాలని ఆకాక్షించారు.

గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి భోగాపురం వాసి మృతి

విశాలాంధ్ర - భోగాపురం : భోగాపురం జాతీయ రహదారిలో భారత్ పెట్రోల్ బంక్ దాటిన తర్వాత శ్రీకాకుళం వైపు వెళ్లే రోడ్డులో సోమవారం రాత్రి సుమారు 8:45 గంటల సమయంలో ఒక గుర్తు తెలియని వాహనము ఒక మగ వ్యక్తిని ఢీ కొట్టింది. దీంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. భోగాపురం వీఆర్వో ఎం.రాము నాయుడు ఇచ్చిన రిపోర్ట్ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా చనిపోయిన వ్యక్తి భోగాపురం గ్రామ తెలుకుల కులానికి చెందిన వసాది సోములు (47)గా గుర్తించడం జరిగిందని భోగాపురం ఇన్స్పెక్టర్ ఎ.రవికుమార్ తెలిపారు.

విసిబిఏ బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారుల హవా

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పట్టణంలో ఉన్న డీఎస్సీ ఇండోర్ స్టేడియంలో ఈనెల 18 నుండి 21 వరకు జరిగిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్స్, సెలక్షన్స్ పోటీలలో విజయనగరం సిటీ షటిల్ బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారులు అన్ని విభాగాలలోను హవా కొనసాగినట్లు కోచ్ జి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం డిఎస్ఎస్ స్టేడియంలో విసిబిఏ అధ్యక్షులు డాక్టర్ విఎస్ ప్రసాద్ కార్యదర్శి, నున్న సురేష్‌లు గెలుపొందిన రు క్రీడాకారులకు అభినందన సభ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు డాక్టర్ కె ఏ నాయుడు, కార్యదర్శి నున్నా సురేష్ లను దుస్సాలతో డాక్టర్ వి.ఎస్ ప్రసాద్, ఎంకెబి శ్రీను, ఎస్.మల్లికార్జున రావు ఇతర సభ్యులు సన్మానించారు. అనంతరం క్రీడాకారులను అభినందిస్తూ వీరికి మంచి శిక్షణను ఇచ్చిన కోచ్ జి శ్రీనివాసరావును అభినందిస్తూ త్వరలో జరగబోవు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు మరింతగా శిక్షణ ఇచ్చి జాతీయస్థాయి క్రీడాకారులుగా తయారు చేయాలని ఆకాంక్షించారు.

టీటీడీ ఆధ్వర్యంలో వేద పారాయణం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠము, విజయనగరములో సామవేద కౌథుమ శాఖ సంహితా హవనము నిర్వహించారు. మహెూపాధ్యాయ రిటైర్డ్ టిటిడి వేద పారాయణ గణేషన్ శ్రౌతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేద విద్యార్థులు వేద పండితులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కు ప్రిన్సిపాల్ కే. వి.ఎస్. కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ లోక కళ్యాణార్ధం వేద విద్యా వ్యాప్తి కోసం ఈ కార్యక్రమం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో చేపట్టామన్నారు. అదే విధంగా ఈ నెల 26 న భారీ వేద సభ నిర్వహిస్తున్నామన్నారు. వివిధ పాఠశాలల నుంచి వివిధ ప్రాంతాల నుంచి వివిధ పుణ్య క్షేత్రాల నుంచి ఈ కార్యక్రమంలో దాదాపు 50 మంది వేద పండితులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని వెల్ల డించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేశస్థానం వేద పండితులు సుందర రామ శ్రౌతి, శ్రీకష్ణ శ్రౌతి,రాజేష్,పంచాపకేశన్, వేద పండితులు క్రిష్ణప్రసాద్, తేజ,పవన్ కుమార్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అనుమానస్పద మృతి

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండలంలో గల ఊటపల్లి దమ్ము పొలంలో మంగళవారం బొత్స హైమావతి (27) అనే వివాహిత అనుమానస్పద మృతి చెందినట్లు బుదరాయవలస ఎస్ ఐ లోకేశ్వరరావు తెలిపారు. మృతిరాలు తండ్రి అప్పలనాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు. తన స్వగ్రామం అయిన గరుగుబిల్లి నుండి ఊటపల్లి మృతిరాలి అత్తవారి గ్రామం అయిన ఊటపల్లి ఉదయం పొలం పనులకు వెళ్లినట్టు ఆమె తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారని ఎస్ ఐ లోకేశ్వర్రావు తెలిపారు. పని చేస్తున్న పొలంలో సోమ్మసిల్లి పడి మృతి చెందిందని. దీంతో అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు కఠినంగా వ్యవహరించాలి

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మంగళవారం 2వ పట్టణ పోలీసు స్టేషనుని సందర్శించి, స్టేషను ప్రాంగణాన్ని, పోలీసు బిల్డింగులోని గదులను, లాకప్, ప్రాపర్టీ గదిని పరిశీలించారు. పోలీసు స్టేషను ప్రాంగణంలో సీజ్ చేసిన వాహనాలు ఏ కేసులోనిది అన్న విషయం తెలిసే విధంగా ట్యాగ్ చెయ్యాలని, రికార్డు మెయింటెయిన్ చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీసు స్టేషన్ లో పని చేస్తున్న పోలీసు సిబ్బందితో మమేకమై, వారు నిర్వర్తిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. స్టేషనులో పని చేస్తున్న ఎసైలను ఎప్పటి నుండి 2 టౌన్లో పని చేస్తున్నది. గతంలో ఎక్కడ పని చేసినది అడిగి తెలుసుకున్నారు. అనంతరం, స్టేషనులోని క్రైమ్ చార్ట్ ను పరిశీలించి, 2వ పట్టణ పోలీసు స్టేషను పరిధిలో ఏ తరహా నేరాలు జరుగుతున్నది, ఏ ప్రాంతంలో జరుగుతున్నది, నేరాల నియంత్రణకు 2వ పట్టణ పోలీసులు తీసుకున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గంజాయి వినియోగదారులు ఎక్కువగా పట్టణ శివార్లలో నివసిస్తున్నారని, వారిని అదుపు చేసేందుకు కఠిన చర్యలు చేపట్టాలని, గంజాయి సేవించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు జరిపే వ్యక్తులను, గంజాయి వినియోగించే వారిని గుర్తించి, వారిపై నిఘా ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణా నియంత్రకు దాడులు ముమ్మరం చేయాలని, ఆకస్మికంగా లాడ్జిలు, వాహనాలు తనిఖీ చేయాలన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చి, తాత్కాలికంగా నివాసం ఏర్పరుచుకునే వ్యాపారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వారు చేసే వ్యాపారులు, తీసుకు వస్తున్న సరుకులు, వాటిని స్టోర్ చేసే గోడౌన్ లను తనిఖీ చేయాలన్నారు. అనంతరం, స్టేషనులో చెడు నడత కలిగిన వ్యక్తుల హిస్టరీ షీట్లును పరిశీలించి, వారిపై హిస్టరీ షీటు నమోదు చేయుటకు గల కారణాలను, ప్రస్తుతం సదరువ్యక్తి స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా పోక్సో, గుట్కా, ఎక్సైజ్ కేసుల్లో నిందితులుగా ఉన్న వారిపై హిస్టరీ షీట్లును గతంలో నమోదు చేసినట్లుగా 2వ పట్టణ సిఐ వివరించారు. హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తు లపై నమోదు అయిన కేసులను, ప్రస్తుతం ఆయా కేసుల స్థితులను అధికారులను తెలుసుకున్నారు. లంకా పట్టణం, వైఎస్ఆర్ నగర్, దాసన్నపేట, గాజులరేగ ప్రాంతాల్లో యువతను చైతన్యపర్చి, మంచి ప్రవర్తనతో నడుచుకొనే విధంగా అధికార్లు కౌన్సిలింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అదృశ్యం కేసుల్లో నిర్లక్ష్యం వద్దని, వారి ఆచూకీ త్వరితగతిన కనిపెట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గంజాయి అక్రమ రవాణా నియంత్రకు చర్యలు చేపట్టాలని, పట్టుబడిన నిందితులనే కాకుండా అక్రమ రవాణకి కారకులైన ప్రధాన నిందితులను గుర్తించి, అరెస్టు చేయాలన్నారు. స్టేషను పరిధిలో గతంలో పట్టు బడిన గంజాయి కేసుల సిడి ఫైల్స్, పరిశీలించి, ఆయా కేసుల పురోగతిని అధికా రులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, హిస్టరీ షీట్లును పరిశీలించి, చెడు నడత కలిగి, చురుకుగా ఉన్న వ్యక్తులపై నిఘా ఏర్పాటు చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విజయ నగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, 2వపట్టణ సిఐ కె.రామా రావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ కే.కే.వి.విజయనాథ్, 2వ పట్టణ ఎస్సై లు ఐ.దుర్గా ప్రసాద్, రాజేష్, మురళీ, ఏఎస్ఐ పైడితల్లి ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తల మాటలకే విలువిస్తాం

గ్రామ కమిటీ సమావేశంలో జామి టీడీపీ నేతల వెల్లడి

విశాలాంధ్ర - జామి : తెలుగుదేశం పార్టీకోసం కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తల మనోభావాలను కాపాడాల్సిన అవసరం నేతలపై ఉందని, వారి మాటలకే విలువిచ్చి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేస్తామని జామి మాజీ జెడ్‌పిటిసి బండారుపెదబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వర్రిరమణలు స్పష్టం చేసారు. సోమవారం రాత్రి జామి గ్రామ కమిటీ అధ్యక్షుడు వేంద్రపు నాయుడు బాబు ఆధ్వర్యంలో గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం స్థానిక శ్రీవేంకటేశ్వర కళ్యాణమండపంలో నిర్వహించారు. ఈసందర్భంగా నేతలు మాట్లాడుతూ వార్డుల పరిదిలో ఏకార్యక్రమమైనా, ఎటువంటి నియామకాలు చేపట్టినా ఆయా వార్డులలో ఉన్న కార్యకర్తలను, నేతలను సంప్రదించడం జరుగుతుందన్నారు. గ్రామానికి సంభందించిన విషయాలైతే గ్రామంలోని పెద్దలంతా చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగు తుందన్నారు. ఎవరి ఇష్టానుసారంగా వారు నిర్ణయాలు తీసుకుంటే ఎట్టి పరిస్థితిలోనూ అంగీకరించేది లేదని స్పష్టం చేసారు. అందరి ఆమోదయోగ్యమైన కార్యక్రమాలను మాత్రమే అమలు చేయాలని అధిష్టానంకు సైతం తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో గ్రామంలోని పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు.

పైడితల్లమ్మకు పుష్పాలంకరణ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ పైడితల్లమ్మ వారు మంగళవారం స్వర్ణాభరణం, కంచి పట్టుచీర, రవిక వస్త్రం, పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఈవో డివివి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో చదురు గుడి వద్ద ఉన్న అమ్మవారికి ఉదయాన్నే పంచామృత అభిషేకాలు నిర్వహించి ఆలయమంతా పుష్పాలతో అలంకరణ చేశారు. అదేవిధంగా రైల్వే స్టేషన్ వద్ద ఉన్న వనం గుడి పైడితల్లి అమ్మవారికి పళ్ళు పూలతో అలంకరణ చేశారు. పైడితల్లమ్మవారిని దర్శించుకునేందుకు సుదూర ప్రాంతాల నుండి భక్తులు ఉదయం నుండే విచ్చేశారు. దేవాలయం వద్దకు విచ్చేసిన భక్తులకు ఆలయ పూజారి బంటుపల్లి వెంకట్రావు, అర్చకులు ఏడిద వెంకటరమణ పూజలు నిర్వహించారు. దేవాలయం వద్దకు విచ్చేసిన భక్తులకు ప్రసాదం వితరణ అన్నదాన కార్యక్రమాలను ఆలయ సీనియర్ అసిస్టెంట్లు ఏడుకొండలు,మణికంఠ ఆలయ అధికారులు ఆధ్వర్యంలో చేపట్టారు

తమన్నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చంద్రశేఖర్ ఆజాద్

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : తమన్నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయ నగరం మండలం గుండాలపేట గ్రామంలో స్వాతంత్ర్య సమర యోధులు చంద్రశేఖర్ ఆజాద్ మరియు లోకమాన్య తిలక్ జయంతులు వారి చిత్ర పటాలకు పూలతో నివాళులు అర్పించి నిర్వహించడమైనది. ఫౌండేషన్ అధ్యక్షులు బొడ్డేపల్లి రామ కృష్ణారావు మాట్లాడుతూ దేశ ప్రజలు వీరి త్యాగాలను ఎన్నటికి మరువలేనివని కొనియాడారు.నిర్భికుడు,హిందూ ధర్మ పరి రక్షణకు శివాజీ జయంతిని, గణేష్ పూజలను బహిరంగంగా నిర్వహించిన తిలక్, స్వాతంత్రయం నా జన్మ హక్కని నినదించిన బాల గంగాధరే నని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదాడ నాగరాజు, ఉపాధ్యాయులు బి. శ్రీనివాస్ రావు, పల్లి మోహన్, కంది రమాదేవి మరియు పిల్లలు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ పాపినాయుడు మృతి

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో గోపాల వలస పంచాయతీ మాజీ సర్పంచ్ అయిన అద్దూరి పాపినాయుడు 95సం.. మంగళవారం తెల్లవారుజామున స్వర్గస్తుల అయినందున వారి ఆత్మకు శాంతి చేకూ ర్చాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము అని తెలిపారు.

యంత్రాలతో వరినాట్లు రైతులకు లాభదాయకం

జిల్లా వ్యవసాయాధికారి వి.టి.రామరావు

విశాలాంధ్ర - జామి : యంత్రాలను వినియోగించి వరినాట్లు వేయడం రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని జిల్లా వ్యవసాయాధికారి వి.టి.రామారావు తెలిపారు. మంగళ వారం ఆయన మండలంలోని పలు గ్రామాలలో ఉన్న వ్యవసాయ పొలాలలను పరిశీలించారు. అందులో భాగంగా కొత్తభీమసింగిలో జొన్నాడ వాసు అనే రైతు యంత్రాలతో వరినాట్లు వేసే విదానాన్ని ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పొలంలో సాగు చేస్తున్న విదానాన్ని, యంత్రాల వినియోగంతో వచ్చేలాభాన్ని అడిగి తెలుసుకున్నారు. యాంత్రీకరణను వినియోగించి వ్యవసాయం చేస్తున్న రైతు వాసును అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ రైతు యంత్రాల వినియోగాన్ని తెలుసుకోవాలని సూచించారు. యంత్రాలతో వరినాట్లు వేయడం వలన మొక్కకు మొక్కకు, వరుసకు,వరుసకు మద్య దూరం వచ్చి పిలకలు ఎక్కువగా వచ్చి మంచి దిగుబడి వస్తుందన్నారు. కూలీల ఖర్చు తగ్గుతుందని, అలాగే యంత్రాల వినియోగం తక్కువ ఖర్చుతో చేయవచ్చన్నారు. ఈవిదానంలో 3లేదా 4 క్వింటాళ్ళ ధాన్యం అధికంగా వస్తుందని వివరించారు. ఈకార్యక్రమంలో కొత్తవలస వ్యవసాయ సంచాలకులు ఎల్.విజయ, జామి వ్యవసాయాధికారి పి. కిరణ్‌కుమార్‌తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మాస్త్రం తయారి

విశాలాంధ్ర - బాడంగి : మండలం వీరసాగరం యూనిట్ బాడంగి గ్రామంలో మంగళవారం రైతులు అందరూ కలిసి బ్రహ్మాస్త్రం తయారు చేయడం జరిగింది. ఏక సాయం ఏ పంటలైన పిచికారి చేయొచ్చు ఒక ట్యాంక్ కి అర లీటర్ వేసుకొని పిచికారి చేయాలి ఆకు కొమ్మ కాయి కాండంతో వచ్చిన పురుగులకు సమర్థ వంతంగా పని చేస్తుంది ఈ కార్యక్రమానికి అడిషనల్ డీపీఎం స్వామి నాయుడు గారు ఏటి శిరీష ఏంటి వై తులసి, యూనిట్ ఇన్చార్జి వై ఈశ్వరరావు, ఐసిఆర్‌పి తెంటు రామతో పాటు పలువురు పాల్గొనడం జరిగింది.

గ్రామీణ వైద్యులకు గ్యాస్ట్రిక్ వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర - గరివిడి : స్థానిక వి గ్రాండ్ నందు ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులకు గ్యాస్టిక్ వ్యాధులపై అవగాహన సదస్సు జరిగింది మహేంద్ర హాస్పిటల్ డాక్టర్ బేవర మహేంద్రగిరి మాట్లాడుతూ అధిక మద్యం మసాలా ఆహారం తీసుకోవడం వలన గ్యాస్ట్రిక్ మరియు క్లోమ గ్రంధి సమస్యలు వస్తున్నాయని అరుగుదల లోపం పుల్లటి తేనుపులు లక్షణాలు ఉంటే ప్రాథమిక పరీక్ష ఎండోస్కోపీ చేసుకోవాలని సూచించారు సదస్సులో ఏపండిసైటిస్ మరియు కాన్సర్ వ్యాధులపై అవగాహన కల్పించాలి ఈకార్యక్రమంలో ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషీ మాట్లాడుతూ రాష్ట్ర ఫెడరేషన్ ఆధ్వర్యంలో 34 సంఘాలు కలిసి ఒక జేఏసీగా ఏర్పడి రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం అందించి ఆగిన శిక్షణ తరగతుల కొనసాగించాలని త్వరలో ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందని అన్నారు సదస్సులో డాక్టర్ జయ శంకర్ కృష్ణ సంఘం ప్రతినిధులు జోనల్ నాయకులు పాల్గొన్నారు.

అమరావతికి రూ.15 వేల కోట్లు..దేశం నాయకుల్లో హర్షం

విశాలాంధ్ర - వంగర : ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ గుడ్ న్యూస్ చెప్పారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేక సాయం చేయనున్నట్లు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ గుడ్ న్యూస్ చెప్పారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేక సాయం చేయ నున్నట్లు ప్రకటించారు. బడ్జెట్ ప్రసంగంలో ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. విభజన చట్టంలో పేర్కొన్న అన్ని అంశాలను అమలు చేస్తామన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక ఆర్థిక సహకారం అందిచనున్నట్లు తెలిపారు. 2024-25 బడ్జెట్‌లో ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్ల రూపాయిల నిధులు కేటాయించ నున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి సహాయం చేస్తామన్నారు. అలాగే, పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రత్యేక రాయితీలు ఇస్తామన్నారు. విశాఖ-చెన్నై ఇండస్ట్రీయల్ కారిడర్ అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు చెప్పారు. విభజన చట్టంలో పొందుపర్చినట్లు వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందిస్తామన్నారు.రాయలసీమ, ప్రకాశం జిల్లా, ఉత్తరాంధ్రకు నిధులు కేటాయిస్తామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రకటించారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి వరాల జల్లు కురిపించారు.ఏపీ విభజన చట్టం అమలుకు పూర్తి స్థాయిలో కట్టుబడి ఉన్నాం.ఏపీకి రాజధాని నిర్మాణం అవసరంగా పేర్కొన్నారు. ఏపీకి ప్రత్యేక ఆర్థిక సాయం చేయాలని కేంద్రం నిర్ణయించింది. అమరావతి నిర్మాణంలో వివిధ ఏజెన్సీల ద్వారా అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించిందిఈ ఏడాది రూ.15 వేల కోట్ల ప్రత్యేక ఆర్థికసాయాన్ని ఏపీకి ప్రకటించింది. ఈ సాయం రానున్న సంవత్సరాల్లో కూడా సంవత్సరాల్లో కూడా కొనసాగుతుందని ప్రకటించిన నిర్మలా సీతారామన్, పోలవరం నిర్మాణానికీ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. వీలైనంత త్వరగా పోలవరం నిర్మాణాన్ని పూర్తి చేస్తామని బడ్జెట్‌లో హామీ ఇచ్చిన నిర్మలా సీతారామన్ పోలవరం ఏపీ జీవనాడిగా పేర్కొన్నా రు.ఆహార భద్రతకు కూడా పోలవరం నిర్మాణం ఎంతో అవసరమన్నారు. పారిశ్రామిక కారిడార్‌ల అభివృద్ధికి ప్రాజెక్టులను ప్రకటించారు. విశాఖ-చెన్నయ్, హైదరాబాద్-బెంగళూర్ పారిశ్రామిక కారిడార్‌లను ఆమె ప్రకటించారు. ఏపీలో నాలుగు రంగాల్లో కీలక ప్రాజెక్టులకు కేంద్రం సాయం అందిస్తున్నారు. రాయలసీమ, ప్రకాశం, కోస్తా ఆంధ్రలలో వెనుకబడిన జిల్లాలకు వివరించారు. విభజన చట్టంలో ఉన్న హామీలను నెరవేరుస్తామన్న ఆమె వివరించారు. పూర్వోదయ పథకం ద్వారా తూర్పు రాష్ట్రాలైన బీహార్, ఏపీ, జార్ఖండ్, బెంగాల్, ఒరిస్సాలకు ప్రత్యేక ప్రాజెక్టులను ఆమె ప్రకటించారు. ఈ నిధులు కేటాయింపు ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఘనతే నని టీడీపీ రాజాం నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మజ్జి గణపతి, టీడీపీ సీనియర్ నాయకులు,మాజీ జెడ్పీటీసీ,మాజీ ఎంపీపీ బొత్స వాసుదేవరావు నాయుడులు అభినందనలు తెలుపుతూ, హర్షం వ్యక్తం చేశారు.